# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

"నెలకి రెండువేలిస్తాను. ఏమంటావు?" అడిగాడు రాజారామ్.

"రెండువేలు ఏం సరిపోతాయి? గోపీని స్కూల్లో కూడా చేర్పించాలి" అన్నది విజయలక్ష్మి దిగులుగా.

"సరిపెట్టుకోవాలి. అంతకంటే ఎక్కువ ఇవ్వడం నాకు సాధ్యంకాదు. రోజులన్నీ ఒకలా ఉండవని గుర్తు పెట్టుకో" సీరియస్‌గా అన్నాడు.

"ఔననుకోండి. రెండువేలతో ఇక్కడ ఎలా బ్రతకాలి? వెయ్యి రూపాయలు లేనిదే రేకుల కొంప కూడా అద్దెకు దొరకదు" అంది జయలక్ష్మి.



"అయితే నువ్వు ఇక్కడే ఉంటావా?"

"ఇక్కడ ఉండక ఎక్కడికి పోను?"

"మీ ఊరు వెళ్లిపో. మీ ఇల్లు పెద్దదేగా? ఒక గదిలో వుంటే సరిపోతుంది. ఊళ్లోనే మీ అన్నలు, మేనమామలు ఉన్నారు. మీ పొలంలో ధాన్యం పండుతుంది. బియ్యం కొనక్కర్లేదు. పప్పులు, మిరపకాయలు వంటివి ఎవరో ఒకరిస్తారు. కూరగాయలు, పాలు కొనే పనేలేదు. ఊళ్లో పంచాయితీ స్కూలు ఉండనే వుంది. ఫీజులు ఏమీ ఉండవు. అందులో గోపీని పడేయ్. నేను పంపించే రెండువేలతో దర్జాగా ఉండొచ్చు" అన్నాడు రాజారామ్.

"దర్జాగానే బ్రతకొచ్చు. కానీ పల్లెటూరి సంగతి మీకు తెలీదు. మొగుడు వదిలేసాడని అంతా చిన్నచూపు చూస్తారు. ముఖాన్నే అడుగుతారు కూడా. అడుగడుగునా అవమానాలు ఎదుర్కొంటూ పుట్టింట్లో ఉండలేనండీ" అన్నది జయలక్ష్మి దీనంగా.

రాజారామ్‌కి చిరాకు కలిగింది. నెలకి రెండువేలు ఇవ్వడానికి సిద్ధపడ్డా ఒప్పుకోవడంలేదే అని ఆలోచనలో పడ్డాడు. తను మంచివాడు కాబట్టి కట్టుకున్న దానికి అన్యాయం చేయకూడదని భావించాడు. వేరే ఎవరైనా అయితే ఏదో ఒక కుంటి సాకుతో వెళ్లగొట్టి వుండేవాడు. ఇది తన మంచితనం అర్థం చేసుకోవడంలేదు. నిజాయితీకి ఈ లోకంలో విలువలేదు అనుకున్నాడు.

"ఐతే ఏమంటావు? అంతకంటే ఎక్కువ ఇవ్వడం సాధ్యంకాదు. నేనేం బిజినెస్ చేయడంలేదు. ఉద్యోగస్తుడిని. అర్థం చేసుకో" సీరియస్‌గా అన్నాడు.

"అర్థం చేసుకున్నాను కాబట్టే మీరు వదిలేస్తానంటే ఒప్పుకున్నాను. కానీ రెండువేలతో ఇక్కడ బతకడం కష్టమని అంటున్నాను. అది మీరు అర్థం చేసుకోవాలి."

"ఆ సంగతి తెలిసే నిన్ను మీ ఊరు వెళ్లమంటున్నది. ఇక్కడ ఆ డబ్బుతో బతకడం కష్టమే. రోజురోజుకీ రేట్లు పెరిగిపోతుంటాయి. పల్లెటూరిలో నీకా సమస్య ఉండదు."

"కానీ నాకు అక్కడ వేరే సమస్యలు ఉంటాయండీ. అందుకని ఇక్కడే ఉండిపోవాలనుకుంటున్నాను" నిబ్బరంగా అంది జయలక్ష్మి.

"నీ ఇష్టం. నేనిచ్చేది ఆ రెండువేలే. అది గుర్తుంచుకో" కోపంతో అన్నాడు రాజారావు.

కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. జయలక్ష్మి తల వంచుకుని ఉంది. రాజారామ్ ఆమెవైపే చూస్తున్నాడు. అతనికి కొన్ని క్షణాలు మనసులో జాలి వంటిది కలిగింది. తన భార్య మంచిదే. అమాయకురాలు కూడా. లేకపోతే తను ఆమెను వదిలేసి వేరే పెళ్లి చేసుకుంటానని అంటే ఏ గొడవా చేయలేదు.

'నేనెట్లా బ్రతకాలండీ పిల్లాడ్ని పెట్టుకుని' అని మాత్రం అంది. అందుకే నెలకి రెండువేలు ఇవ్వాలనుకుంటున్నాడు. అలా కాకుండా అరచి గోల చేసి ఏడుపులు, పెడబొబ్బలు పెట్టి వుంటే 'కోర్టుకి పోవే, నీ ఇష్టం వచ్చింది చేసుకో' అని ఉండేవాడు.

జయలక్ష్మి మంచిదేగానీ వాళ్ల ఊరు వెళ్లిపోవడానికి ఒప్పుకోవడం లేదు. అదే తలనొప్పిగా ఉంది. నిజానికి రెండువేలతో ఒంటరి ఆడది పిల్లాడిని పెట్టుకుని ఈ సిటీలో బతకడం ఎంతో కష్టం.

"ఏం మాట్లాడవేం?" రెట్టించాడు రాజారామ్.

"సరేనండీ. మీ ఇష్టం వచ్చినట్లు కానివ్వండి" తల వంచుకుని చెప్పింది జయలక్ష్మి.

"హమ్మయ్య... ఒప్పుకున్నారు కదా. ఇప్పుడు హేపీగా ఉంది. మరి ఇంట్లో నుంచి ఎప్పుడు వెళ్తావు?" అడిగాడు రాజారామ్.

"ఏదైనా గూడు చూసుకోవాలికదండీ. చూసుకుని వెళ్లిపోతాను" అన్నది.

"అదేదో త్వరగా చూడు" అని వెళ్లిపోయాడు రాజారామ్.

***

రాజారామ్‌కి జయలక్ష్మితో పెళ్లయి ఏడేళ్లయింది. గోపీ పుట్టి మూడేళ్లయింది. పల్లెటూరి అమ్మాయని అయిష్టత చూపించినా తల్లి బలవంతంగా అంటగట్టిపోయింది. ఎలాగో కాపురం చేస్తున్నా అందరి భార్యల్లా నాగరికత లేదనీ, ఫ్యాషన్ తెలియదనీ విసుక్కుంటూనే వుండేవాడు. ఈమధ్య అతనికి రాణి పరిచయమైంది. ఇద్దరి మధ్యా ప్రేమ పుట్టింది.

భార్యను వదిలించుకుంటే పెళ్లి చేసుకుంటానని కండిషన్ పెట్టింది రాణి. ఆమె తన సెక్యూరిటీ చూసుకోవాలి కదా అని. అది రాజారావ్ కూడా అర్థం చేసుకున్నాడు.



## నేనున్నానుగా...!

దీపికా పదుకొనెని వాళ్ల నాన్న ప్రకాష్ పదుకొనె మంచి క్రీడాకారిణిగా చేయాలనుకుంటే ఆమె కాస్త సినిమా స్టార్‌గా మారిపోయింది. దీపిక చెల్లెలు అనీషా మాత్రం 'గోల్ఫ్' క్రీడాకారిణిగా ఇప్పుడిప్పుడే మంచి ఫామ్ లోకొస్తోంది. 'నా చెల్లెలు నాకంటే ఐదేళ్లు చిన్నది. ఆమెకి కూడా సినిమా ఆఫర్లు వస్తున్నాయి. కన్నడ రంగం నుంచి కొంతమంది నిర్మాతలు ఆమెని హీరోయిన్‌ని చేస్తామంటున్నారు. కానీ తనకి ఇష్టం లేదు. అయినా మా ఫామిలీ నుంచి ఒకరున్నారుగా సినిమా రంగంలో. చాలు' అంటోంది దీపిక.



తను రాణీని పెళ్లి చేసుకుంటానని చెప్పినప్పుడు జయలక్ష్మి షాక్ తినక పోవడం అతనికి ఆశ్చర్యం కలిగించింది. ఏదో ఒక రోజున తను ఆమెను వదిలించుకుంటానని మానసికంగా సిద్ధపడిందేమో అనుకున్నాడు. రెండు వేల భృతికి ఒప్పుకుందిగానీ తమ వూరి నుంచి తండ్రిని, అన్నదమ్ముల్ని పిలిపించి గొడవ చేస్తుందేమో అనే సందేహం ఏ మూలో అతన్ని పీడి స్తోంది. ఈ సిటీకి వచ్చి వాళ్లు తనను ఏమీ చేయలేరుగానీ నలుగురిలో అల్లరవుతుంది. అంతకంటే ఏంలేదు. కానీ జయలక్ష్మి ఆ ప్రయత్నం కూడా ఏం చేయలేదు,.

★★★

ఒకరోజు సాయంకాలం రాజారామ్ ఆఫీసునుంచి రాగానే జయలక్ష్మి సామాను సర్దుకుని సిద్ధంగా ఉంది.

"మీ కోసమే ఎదురు చూస్తున్నానండీ. ఈ పూట వెళ్లిపోతున్నాను" అంది.

"మంచిది. సిటీలోనే వుంటానంటున్నావు కాబట్టి నెలనెలా వచ్చి డబ్బు తీసుకువెళ్లు" అని రెండువేలు ఆమె చేతిలో పెట్టాడు. ఆమె తల వూపింది.

రాజారామ్ ఫ్లాట్ బయటకు వచ్చి ఏదైనా ఆటో(ట్రాలీ కనబడుతుందేమో నని చూసాడు. అటువంటిదేమీ కనబడలేదు.

"సామాను ఎలా తీసుకువెళ్తావు? ఆటో ట్రాలీ మాట్లాడుకోలేకపో యావా? పోనీ మన అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌కి చెప్పినా తీసుకువస్తాడు కదా" అన్నాడు రాజారామ్.

"అక్కర్లేదండీ. ఎదురు అపార్ట్‌మెంట్‌లోనే చూసుకున్నాను. రోడ్డు దాట డమేగా. దానికి ఆటో ఎందుకు?" అని నవ్వింది జయలక్ష్మి.

జయలక్ష్మి చెప్పింది విని షాక్ తిన్నట్లు బిగుసుకుపోయాడు రాజా రామ్. తమ అపార్ట్‌మెంట్‌కి ఎదురుగా రోడ్డు అవతల వుంది శాంతి అపార్ట్ మెంట్. అందులో ఫ్లాట్ అద్దె ఐదువేలకి తక్కువలేదు. తను జయలక్ష్మికి ఇస్తానని చెప్పింది నెలకి రెండువేలు. మరి ఐదువేలు అద్దె చెల్లించి అందులో ఫ్లాట్ ఎలా తీసుకుంటుంది? అతనికేం అర్థం కాలేదు.

"నీకేమైనా మతిపోయిందా? అందులో ఫ్లాట్ అద్దె ఎంతో తెలుసా? నెలకి ఐదువేలు. అంత డబ్బు ఎక్కడ్నుంచి తెస్తావు? నేనిచ్చేది రెండు వేలు. తెలుసుగా" సీరియస్‌గా అన్నాడు రాజారామ్.

"నేను అందులో ఫ్లాట్ అద్దెకు తీసుకోలేదండీ"

"మరి?"

"వాచ్‌మెన్ గదిలో ఉండబోతున్నాను"

"ఏంటీ? వాచ్‌మెన్ గదిలోనా? అది సింగిల్‌రూమ్. అందులో నువ్వుంటే మరి వాచ్‌మెన్ ఎక్కడుంటాడు?"

"అందులోనే వుంటాడు."

"ఏంటీ నువ్వు చెప్పేది? నాకేం అర్థం కావడంలేదు."

"ఇందులో అర్థం కాకపోవడానికి ఏముంది? అక్కడ వాచ్‌మెన్ నారా యణ భార్య చనిపోయింది. ఒంటరిగా ఉంటున్నాడు. తల్లి వుందనుకోండి. నేను అతనితో ఉంటానని అడిగాను. అంతా విని సరేనన్నాడు. మీరు రాణీని పెళ్లి చేసుకుంటున్నారు. నేను నారాయణతో ఉంటాను. తప్పేముంది?"

"ఏంటీ నువ్వనేది?" కోపంతో కేకలు పెట్టాడు.

"అర్థం కాలేదా? నేను నారాయణతో కలసి కాపురం పెడుతున్నాను. ఇంటికి అద్దె లేదు. కరెంటు బిల్లు, నీళ్ల బిల్లు లేదు. మీరు రెండువేలు ఇస్తారు. అతనికి రెండువేలు జీతం ఇస్తున్నారు. పైగా ఇస్త్రీ చేసి డబ్బు సంపాదిస్తాడు. హాయిగా గడిచిపోతుంది. గోపీని మంచి స్కూల్లో చదివిం చవచ్చు. ఏమంటారు?"

రాజారామ్ కోపంతో వూగిపోతూ జయలక్ష్మిని చాచి లెంపకాయ కొట్టాడు. "నా పరువు తీయాలని చూస్తున్నావా? నోరు మూసుకుని ఇంట్లో పడివుండు. కాలు బైట పెడితే చంపేస్తాను" అని కేకలు పెట్టాడు.

"ఎందుకలా అరుస్తారు? పక్క ఫ్లాట్స్ వాళ్లు వింటారు" అని తలుపులు మూసి నవ్వింది జయలక్ష్మి.

'వామ్మో... పల్లెటూరి దానికి ఇంత తెలివా? ముచ్చు ముఖంది ఇంత ఆలోచన చేసిందా? తనని వదిలి ఎదురు అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌తో కాపురం పెడితే ఇంకేమైనా ఉందా? తను బతికుండీ చచ్చినట్లే. అంతా ముఖాన ఉమ్మేస్తారు. ఛీ...' అనుకున్నాడు. అలాంటి దృశ్యం కళ్ల ముందు కనిపించి కంపించిపోయాడు రాజారామ్. 'తను ఎంత తెలివితక్కువ ఆలో చన చేసాడు?' అనుకుని లెంపలు వేసుకున్నాడు.

☆

## బిచ్చరపిడుగు

మూడేళ్ల మేక్స్‌మెగ్రా రాత్రి మూడుగంటలకు మంచం దిగి తన అన్న చెప్పులు వేసుకుని ఇంటి డబుల్ లాక్ తెరుచుకుని మైలున్నర దూరంలోని సూపర్ మార్కెట్‌కి వెళ్లాడుట. ఒక షాపు అద్దంలోంచి వాడు చూస్తుంటే ఆ దారిన పోతున్న వేన్ డ్రైవర్ జేమ్స్ చూసి కంగారుపడి వాడ్ని దేనికి వచ్చా వని అడిగితే స్వీట్లకోసమన్నాడట. వాడి పేరు, ఇల్లు ఎక్కడుందో అడిగి పోలీసులకు ఫోన్ చేసి రప్పించాడట. 30 ఏళ్ల అమీ తమ ఇంటి బెల్లు మోగితే ఇంత అర్ధరాత్రి ఎవరొచ్చారా అని వెళ్లి తలుపు తీసి పోలీసు వద్ద నున్న తన కొడుకును చూసి షాక్ అయిందిట.

## షార్ట్‌హ్యాండ్ పుట్టుక

క్రీ.పూ.106-43 సంవత్సరాల మధ్య రోమన్ సామ్రాజ్యంలో గొప్ప రాజనీతిజ్ఞుడిగా, న్యాయవేత్తగా, వేదాంతిగా పార్కస్ సిసిరో ప్రఖ్యాతిగాం చాడు. ఆయన వక్తృత్వ పటిమ, మాట్లాడే తీరు, జ్ఞానసంపద శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని చేసేవి. అయితే ఆయన ఉపన్యాసాన్ని మళ్లీ మళ్లీ వినాల నుకునేవారికి వీలు కలిగించడానికి ఆయన దగ్గర పనిచేసే బానిస టైరో ఆ ఉపన్యాసాన్ని లేటిన్ షార్ట్‌హాండ్‌లో లిఖితం చేసాడట. అతను కల్పించిన షార్ట్‌హ్యాండ్ సైన్స్ (గుర్తులు) 4000 దాకా ఉండేవిట. క్రమక్రమంగా అవి 13,000 వరకు పెరిగాయి. ఆయన ఉపన్యాసాలన్నిటినీ టైరో పబ్లిష్ చేసా డుట. ఎన్నో ఏళ్ల తర్వాతగాని ఇంగ్లీషు షార్ట్‌హ్యాండ్ తయారు కాలేదు.

-విమలారామం

